గ్రామాలు తిరగడం పూర్తిఅయింది. వీరయ్యమీద రిపోర్టులేగాని ఒకరుకూడా అతని మంచితనంగురించి ముచ్చటించిన పాపాన లేదు. ఎవరయితే తన కండగా ఉంటూ ఉన్నాడో వాళ్లు కూడా తనమీద వ్యతిరేకంగా రిపోర్టు లిచ్చారు. సాయంత్రం 7 గంటలకు సంచారం పూర్తయింది. తిరిగి బస్తీ చేరుకున్నారు. బంగాళాలో మంత్రిగారు పగలంతా ఎండలో పడిన శ్రమపోవడానికి విశ్రాంతితీసుకుంటున్నారు. వీరయ్యగూడా చాలా అలసిపోయాడు. మనసంతా చింతాక్రాంతమై ఉంది. మంత్రిగారికి తన తుదిప్రార్థన వినిపిద్దామని మంత్రిగారు శయనించిన గదివాకిలి దగ్గర నిలబడి, "అయ్యా నా ప్రార్థన వినండి!" అన్నాడు. మంత్రిగారు మంచంలో చివాలున లేచి కూర్చుని "నీవు రేపుదయం కనిపించు. పో యింటికి. నే నీ రాత్రి నీవిషయం ఇంకా దర్యాప్తు చేసి నీకు రేపు చెబుతాను. నీవిషయమేమీ సంతృప్తికరంగా లేని మాట నిజం!" అన్నారు.

వీరయ్యకు కళ్లనీళ్ల పర్యంతమైంది. "పెద్దలు మీరు కనికరించాలి. వారంరోజులలో నా కుమార్తె వివాహం! ఈ సమయంలో సంభవించిన యీ ఆపదనుంచి నన్ను మీరు కాపాడితే, మీమేలు నే నీ జన్మలోమరచిపోను!" అన్నాడు వీరయ్య.

"నాకు చాలా బడలికగా వుంది. రేపు కనిపించు!" అన్నాడు మంత్రిగారు. వీరయ్య కునికే గుడ్డిదీపస్తంభంవలె మినుకు మినుకుమను ఆశలో మునిగి జీపుకా రెక్కి ఇంటికి వెళ్లాడు. అప్పటి కప్పుడే ఇనస్పెక్టరు సామాను తెచ్చిపడేశారు. పందిళ్లకు స్తంభాలు, తాటాకులు వచ్చాయి. ఇల్లంతా పెళ్లికబుర్లతో మారుమ్రోగిపోతోంది. అలిసి, సొలిసి, నిట్టూర్పులు నిగుడిస్తూ, మొఖాన విన్నదనం వికసిస్తూ లోనికి వచ్చిన వీరయ్యను చూచి భార్య 'ఏం అలా ఉన్నా రేం?' అన్నది.

వీరయ్య జవాబివ్వక సరాసరి పడకగదిలోకి పోయి, కోటు, తలపాగా తీసి పందిరి మంచంలో పరుండి సన్నగా దుఃఖించనారంభించాడు. భార్య పాపం! కారణం తెలియక చాలా ఆందోళనపడింది.

మధ్య పెద్ద హాలులో సోఫాలలో కూర్చుని కుమారులు మద్రాసురేడియో కేంద్రంనుంచి వసంతకోకిలపాట వింటూ ముచ్చటలాడుకుంటున్నారు. ధనార్జన చేయటంలోని కష్టం తెలియని సుకుమారులు. వాళ్లకు తండ్రిగా రేదో బాధతో దుఃఖిస్తున్న సంగతి తెలియలేదు. తల్లి వచ్చి 'మీ నాన్నగారికి వొంట్లో సరిగా లేదు! కాస్త రేడియో ఆపండర్రా!' అని గదిలోకి వెళ్లి "ఏమండీ! ఎలా వుంది వొంట్లో-? వడదెబ్బ తగిలిందా! సరిగ్గా మండువేసంగిలోనే కుదిరింది గావాలు ఆ మంత్రికి సంచారం? వాళ్ల దేం పోయింది: క్రింది ఉద్యోగు లేమైతే వాళ్ల కేం? గుండెల్లో నొప్పిగా వుందా? కాస్త నెయ్యి రాచి తోముంతా నుండడి. ఏదీ ఆ చొక్కా కాస్త వూడదీయండి!" అని బ్రతిమాలింది. తాసిల్దారు జవాబీయక విద్యుద్దీపకాంతిలో పందిరిమంచంలో బోర్లపడుకుని సన్నని మూలుగుతో బాధపడుతున్నాడు. భార్యకేమీ తోచలేదు. పెద్దకుమారుణ్ని పిలిచి 'నీవు త్వరగా వెళ్లి డాక్టర్ను పిలుచుకరా! నాన్నగారి పరిస్థితేమీ సరిగా లేదు!' అన్నది. తాసిల్దారు కామాటలు వినిపించలేదు.

## 4

డాక్టరు కారుమీద వచ్చి వీరయ్య గదిలో ప్రవేశించి 'తాసిల్దారుగారూ! ఒంట్లో ఎలా వుంది?' అన్నాడు. వీరయ్య మంచంలో కూర్చొని "చాలా బడలిక చేసింది : మనసంతా పిరికిగా ఉంది. మంత్రిగారితో సంచారం చాలా ప్రయాసైంది!" అన్నాడు. వైద్యుడితో తన మానసికబాధ చెప్పలేదు. కాని వైద్యుడు వీరయ్యను పరీక్ష చేసి "మీ వొంట్లో బాగానే వుంది. మీ రేదో విషయంగూర్చి అధైర్యపడుతున్నారు. మీ కుత్సాహం కలిగించే మందు పంపిస్తాను. ఈరాత్రి మూడుసార్లు త్రాగండి." అని చెప్పి వెళ్లిపోయాడు.

వైద్యుడు వెళ్లిన తరవాత వీరయ్య భార్య అనంతలక్ష్మితో రహస్యం చెప్పినాడు: ఆమె విని నిర్విణ్ణురాలయింది. నోట మాట రాలేదు. ఆమెకు కళ్ల నీళ్ల పర్యంతమైంది.

"అమ్మాయి పెళ్లి ఈ లగ్నానికి జరుగుతుం దని నాకు నమ్మకం లేదు. మీరు బాగా ఆలోచించి ఏం చేస్తే ఈ ఆపద తప్పుతుందో నిర్ణయించుకోండి!" అన్నది.

ఆ రాత్రి తెల్లవార్లు వీరయ్య భార్యతో అనేకమార్గాలు ఆలోచించాడు. కాని త్రోవ ఒకటికూడా లభించలేదు.

"ఇన్నాళ్లూ నాకు స్నేహితులుగా వున్న వాళ్లే కొందరు నన్ను ఉద్యోగంలోంచి తీసివేయించడానికి కుట్ర పన్నారు. మంత్రిగారు నన్ను ఎంతో ఆదరంతో చూచేవారు ఇదివరకు! నా దురదృష్టంవలన ఆయనకు నామీద దయ తప్పిపోయింది! ఆయన చాలా కోపంగా వున్నాడు. ఇన్నాళ్లూ మంత్రివర్గంపక్షంవాళ్లు తమ జానిసగా నన్ను వాడుకున్నారు. ఇప్పుడు నన్నాదుకునేవాడొకడూ కన్పించడం లేదు!" అన్నాడు వీరయ్య గద్గదకంఠంతో. అనంతలక్ష్మికి కళ్లనీళ్ళు వచ్చినాయి. చావటానికి సిద్ధంగా ఉన్న రోగివద్ద భూతకాలాన్ని, ఆ వైభవాన్ని తలుచుకుని ఏడిచే విధంగా ఆమె ఏవేవో జ్ఞప్తి కలయించి కొసరి వసంతకాలమున కోయిల క్రొచ్చిన భంగి నేడ్చింది.

భళ్లున తెల్లవారింది. వీరయ్య లంకణాలు చేసిన మనిషల్లే నీరసంగా ఉన్నాడు. ముఖాన కళ లేదు: ఉత్సాహం లేదు. ఉదయం ఎనిమిదిగంటలకు మంత్రిగారిని కలుసుకోడానికి జీపుకారులో బంగాళాకు వెళ్లాడు. మంత్రిగారికి కానుకగా మంచి మామిడిపళ్లు ఒక డజను, బత్తాయిలు ఒక డజను, ద్రాక్ష- తీసుక వెళ్లాడు. మంత్రిగారా ఫలములు చూచి చిరునవ్వు నవ్వి "నన్నుకూడా నీ స్థాయికి మారుస్తున్నావు. నీవు కూతురి పెళ్లిపనులసందడిలో జమాబందిపని సరిగా చూట్టంలేదు. రెవిన్యూ ఇనస్పెక్టర్లనీ, కరణాల్ని, గుమస్తాల్ని

(34-వ పేజీ చూడుడు)

రు. 100 బహుమానం
(గవర్నమెంటు రిజిస్టరు)
తెల్లవెంట్రుకలను అంత మొందించండి. రంగులు వాడకండి. మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లదాకా వల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తల నొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ. 2-8-0 తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి. హెచ్చు తెల్లబడితే 3-8-0 పెట్టి (మూడు ఒకసారి 9-0-0.) తలంతా తెల్లబడితే రు. 5-0-0 లది (మూడు ఒకసారి రు. 12) కొనండి. ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు. 100 బహుమానం. పూర్ణ విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి.
**Bharat Kalyan Aushadhalaya.**
Post Bag No 6725, Calcutta. (A-P)

కొన్ని దినములుగా నతడు భోజనము చేసినట్లే లేదు. అతని రక్షించుటకు తనతో వచ్చిన బాలవీరులలో చిన్నవాని నప్పగించి, రెండవవానితో నగరనాయకుల నన్వేషించుచు అన్నమంత్రి బయలువెడలెను.

ఒక ప్రక్కను వారు వసదికరణశాలను జూచిరి. కొద్దిసేపటి వరకును అక్కడ కరణములు వ్రాయుచుండిన చిహ్నములు కనబడినవి. కాని కరణములు లేరు. వారు వెళ్లిపోవుచు కొన్ని పత్రములు ఒకమూల ప్రోవువేసి అగ్ని ముట్టించినట్లున్నది. ఆ యగ్ని ఇంకను రాజుకొనుచునే యున్నది. దానిని వెంటనే ఆర్పించి ఆ గదికి బ్రాహ్మణవీరులను కాపుపెట్టి అన్నమంత్రి త్వరితగతిని రెండవ బాలవీరునితో నాయకులకై వెదకుచు వసది గాలింపసాగెను.

నేమినాథ విగ్రహమునకు దక్షిణమున నున్నగది వారు ప్రవేశించిరి. అందుండి పాతాళగృహమునకు బోవు ద్వార ముపలక్షించి యా బాలవీరుడు గోళ్యము అని దూర మాలోచింపక ముందుకు అడుగు వేసి క్రిందపడిపోయెను.

* * * *

బాలవీరుడు చేసిన యుపచారములతో సిద్ధనంద్యాచార్యుడు కొంచెము తేరికొనెను. వసది పాకశాలనుండి గోక్షీరములు తెప్పించి సిద్ధనంద్యాచార్యులకు అతడు త్రావించెను. కొంచెము ఓపికరాగానే సిద్ధనంద్యాచార్యులు "ఎక్కడ నుంటిని" అని యడిగెను. బాలవీరుడు శాంతముగా "వసదిలోనే ఉన్నారు. ఆ దుష్టులందరు పారిపోయినారు" అనెను.

సిద్ధనంద్యాచార్యులు నిట్టూర్చెను.

* * *

జైనవసదిక్షేమ వశమైనతర్వాత శైవవీరులకు దానిని నేల మట్టము చేయకుండ పట్టుట సాధ్యము కాకుండెను. వారి సంప్రదాయమున జైనవసదుల విటతాట మొనరించుట యొక పుణ్యకార్యము. పాల్కురికి సోమనాథుడు పండితారాధ్యచరిత్రలో శైవభక్తులు ఎన్ని జైనవసదులను వ్రచ్చి వ్రయ్యలు చేసినట్లు వర్ణింపలేదు? ప్రాచీన శివభక్తులను తాముమ అనుకరింపవలెనని వారును ఉగ్రులగుటలో నాశ్చర్యమేమి? కాని అన్నమంత్రీశ్వరుని యాజ్ఞలను అనకట్టకు వారు విధిలేక కట్టుపడిపోవలసినవారైరి.

---

# తాసిల్దారు

(11-వ పేజీ తరువాయి)

పెళ్లిపనులకు సహాయం చేయమని నియమించావుట! ఇక నీదాహంగూర్చి నాకు పూర్తి వివరాలు లభించాయి. నీకు మంత్రుల సహాయముందని ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రజ లీలా చెప్పుకొనడం మా గౌరవప్రతిష్ఠలకు భంగం! అందువలన ప్రజలలో నేను విశ్వాసం కలిగించవలెనంటే, మంత్రివర్గం నీవిషయంలో దయాదాక్షిణ్యాలు చూపట మసంభవం! నీవైనా మితిమీరిపోయావు. స్వార్థానికికూడా కొంత మితి వుండాలి. ఇది ప్రజాప్రభుత్వం! ప్రజల మాటలు పాటించకపోతే, యీమాటు ఎన్నికలలో క్షమా కివడూ ఓటివ్వడు. తెలిసిందా?" అన్నాడు - ఫలములు నిరాకరించాడు.

వీరయ్య గద్గదకంఠుడై, వలలో చిక్కిన పక్షియై, "అయ్యా! నేను పిల్లలుగలవాణ్ణి! పెద్దకుటుంబీకుణ్ణి. బ్రిటిషుప్రభుత్వకాలంలో నేనొక గుమాస్తాగా వుండి ఎన్నో బాధ లనుభవించాను. మన దేశానికి స్వతంత్రం లభించింది. నా కుద్యోగం ప్రమోషనయింది. నావల్ల తప్పులుంటే వుండవచ్చు. కాని అవిచాలాచిన్న దోషాలు. వాటిని క్షమించి మీరు నన్ను కాపాడాలి." అన్నాడు.

"చిన్నవి కావు. చాలా పెద్దవి. అసలు నీ వుద్యోగమే పూడుతుంది: నేను నీకు సహాయం ఏవిధంగా చేద్దామా అని ఆలోచిస్తున్నాను. నిన్ను కొన్నాళ్లుసస్పెన్షనులో పెట్టడమా - లేక నిన్ను తిరిగి రెవిన్యూ ఇనస్పెక్టరుపనిలోకి మార్చడమా: అని ఆలోచనలో ఉంది. నే నీ రాత్రి మెయిలుకు మద్రాసు వెళ్లిపోతున్నాను." అని చెప్పి మంత్రిగారు తొందరపనులమీద కారులో ఏదో వూరు వెళ్లిపోయారు.

వీరయ్య ఇంటికి వచ్చి అచ్చువేసిన శుభలేఖలు పోస్టులో వేయవద్దన్నాడు. పెళ్లి యీ లగ్నానికి జరగడ మసంభవ మన్నాడు. ఏమీ తోచక యింట్లో అందర్నీ తిట్టిపోశాడు. "ఈ పెళ్లిప్రయత్నం ఏముహూర్తాన ప్రారంభించామో, ఆరోజునుంచీ నాదశ మారింది." అని విసుక్కున్నాడు. ఆరోజునసే రెండుమాసాలు సెలవు కావాలని జిల్లాకలెక్టరుకు వ్రాసుకున్నాడు.

నాలుగురోజులలో వీరయ్యకు మద్రాసునుంచి ఆర్డరు వచ్చిందన్నారు. ఆవిషయాన్ని పత్రికలు ప్రచురించాయి: ప్రజలానందించారు.

"లంచగొండితనానికి అలవాటు పడి విధులను సరిగా నిర్వర్తించక యథేచ్ఛగా ప్రవర్తిస్తున్న తాసిల్దారు వీరయ్యను ఒక ఏడాదిపాటు సస్పెండ్ చేయడమైనది!"

ఆ వుత్తరవు చదువుకుని నేల కూలిపోయాడు వీరయ్య! ఇంటిల్లిపాదీ గోలుమన్నారు. అది పత్రికలలో ప్రచురింపబడేసరికి ఆ కుటుంబానికి తలవంపులైంది.

వీరయ్య ఆరుమాసాలు మద్రాసుచుట్టూ తిరిగాడు సస్పెన్షన్ఆర్డరు రద్దుచేసి రివిన్యూ ఇనస్పెక్టరుపనైనా యిప్పించమని! కాని లాభం లేకపోయింది.

ఆశ్రితపక్షపాతం వహిస్తున్నదని మంత్రివర్గాన్ని దూషించిన ప్రజలు వీరయ్యవిషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యతో తృప్తిపడ్డారు!.

---

కుష్టు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స, క్యాటలాగు ఉచితం
జి. వి. రెడ్డి అండ్ కో., "భాస్కరాశ్రమము", గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా

గనోక్వాల్
పన్నెండు గంటలలో గుణము
హెచ్.రహమాన్, రాజమండ్రి